

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 29 ఏప్రిల్ 2023 పేజీలు : 04


# చంద్రబాబు పగటి కలలు

- రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయం
- క్యాడర్‌ను కాపాడుకునేందుకే చంద్రబాబు తంటాలు
- అందులో భాగమే ఎల్లో మీడియాతో కలిసి దుష్ప్రచారం
- జగన్ నాయకత్వంపై ప్రజల్లో పూర్తి విశ్వాసం
- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబు పగటికలలు కంటున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్‌సిపి పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని, కేవలం కేడర్‌ను కాపాడుకోవడం కోసమే చంద్రబాబు తంటాలు పడుతున్నారని తెలిపారు. నగరంలోని 40వ డివిజన్‌లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్దిని వివరించారు. స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. సుమారు ఏడాది కాలంగా గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ప్రజల గడప వద్దకు వెళ్తున్నామని, జగన్ నాయకత్వం పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు తోడు సచివాలయ వ్యవస్థ పనితీరు బాగుందని ప్రజలు చెబుతున్నారన్నారు. జనం సంతోషంగా ఉంటే చంద్రబాబు మాత్రం బాధపడుతున్నారని అన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు.. ప్రజల సంక్షేమం కోసం చేసిందేమీ లేదన్నారు. అందుకే ఇప్పుడు ఎల్లో మ ఈడియాను అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై, సీఎం జగన్‌పై విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు. అధికారం రాదన్న ఫ్రస్టేషన్‌లో సీఎం జగన్‌పై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏకంగా రూ.2 లక్షల కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. చంద్రబాబుకు ప్రజా సంక్షేమం పట్ల విజన్ లేదని, కేవలం అధికారంలోకి రావడం మాత్రమే ఆయన విజన్ అన్నారు. ఒంటరిగా పోటీ చేస్తే గెలవలేమని తెలిసి పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారని దుయ్యబట్టారు. జగన్ సంక్షేమ పథకాలు ఇస్తూ రాష్ట్రాన్ని అప్పులమయం చేస్తున్నారని అంటూనే తాను అధికారంలోకి వస్తే రెట్టింపు సంక్షేమం అందిస్తామని చంద్రబాబు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు చంద్రబాబు ఎప్పుడూ వ్యతిరేకమేనని అన్నారు. గతంలో వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ ఇస్తామంటే అవహేళన చేశారని గుర్తు చేశారు. చరిత్రలో ఎవరూ చేయని విధంగా అన్ని వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తిగా వైఎస్ జగన్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ప్రజల్లో వైసీపీకి ఆదరణ పెరిగిందని, మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, జేసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంట మధు, కార్పోరేషన్ల డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, వైసీపీ బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, వైసీపీ నాయకులు ఖాదర్, షరీఫ్, సందీప్, ఇసాక్, నల్లప్ప, గజ్జల లక్ష్మణ్, గౌతమి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు కొట్టు... ట్రాన్స్‌ఫార్మర్ పట్టు

- తుంగలో తొక్కిన సీనియార్టీ
- ఉత్తుత్తి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్
- ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు డబ్బు
- ప్రజాప్రతినిధుల పేరుతో అవినీతి
- విద్యుత్తుశాఖలో అక్రమాలు




**డి.హిరేహాళ్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

విద్యుత్తుశాఖ అవినీతి, అక్రమాలకు నియలంగా మారింది. చేయితడుపు వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ పట్టుకెళ్ళు. ముందుగా వ్యవసాయ ఆన్‌లైన్ టాన్స్ ఫార్మర్ అప్లికేషన్(దరఖాస్తు) చేసుకున్న రైతులను పక్కన పెడుతారు. డబ్బుచ్చిన రైతు తోటకు ట్రాన్స్ ఫార్మర్ చేరుతుంది. సీనియార్టీ అర్హత ఉన్నా పేరున్న అధికార పార్టీ నాయకులు చివరికి ఎమ్మెల్యే పేరునుకూడా వాడుతు విద్యుత్తు శాఖ అధికారులు రెండు చేతులా జోబులు నింపుకుంటున్నారు. మానవత్వంలేని విద్యుతు శాఖాధికారులు రైతులతో పలుమార్లు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ ఆన్‌లైన్ దరఖాస్తుకు, ఎస్టిమేషన్ పేరుతో ప్రతిసారి రూ.1000లు నుండి రూ.2000లు వరకు దండుకుంటున్నారు. డి.హిరేహాళ్ విద్యుత్తు శాఖ ఏఈ ప్రైవేట్ వ్యక్తిని మధ్యవర్తిగా ఏర్పరచుకుని ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఎస్టిమేషన్లు వేయిస్తుండడంవల్లే అవినీతి, అక్రమాలకు తెరలేపారు. ఈ తతంగం ఏడిఈ, డిఈ కనుసనుల్లోనే జరుగుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. డి.హిరేహాళ్ మండలంలోని 16 పంచాయతీల్లో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు 50 మందిదాకా ఉన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు రూ.100లు మాత్రమే తీసుకోవాలి అయితే విద్యుత్తు శాఖాధికారులు రూ.1000లు నుండి రూ.2000లు వరకు దండుకుంటున్నారని పలువురు బాధిత రైతులు వాపోతున్నారు. పలువురు రైతులు ఇప్పటికే మూడు సార్లు రిజిస్ట్రేషన్ చేసుకుని రూ. 1000లు నుండి రూ. 2000లు వరకు విద్యుత్తు అధికారికి ముట్ట జెప్పినట్లు బాధిత రైతులు లబోదిబో మన్నారు. కాదలూరు పంచాయతీలో గంగాధర, కొల్లారప్ప, మలెప్ప రైతులు ఇప్పటికే మూడు సార్లు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు చేంచి డబ్బు చెల్లించినా ఫలితం సూన్యమని



విద్యుత్తు శాఖ కార్యాలయం

నేటికి తమకు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు అందలేదని ఇక సీనియార్టీ ఎక్కడుందని పలుకుబడి డబ్బున్న వారికి ఈ సీనియార్టీ వర్తించదా అని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు శాఖాధికారులు సీనియార్టీని తుంగలో తొక్కి చేతులకు, జోబులకు ప్రాధాన్యతనిచ్చి చిన్న, సన్నకారు రైతుల కడుపు కొడుతున్నారని బాధిత రైతులు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. మొదటి ఘట్టం ఆన్‌లైన్ రిజిస్ట్రేషనైతే రెండవ ఘట్టం ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు ఆసమయంలో విద్యుత్తు సంస్థంబాలు, ఇతర మెటీరియల్, ట్రాన్స్‌ఫార్మర్ ఫిటింగ్, విద్యేత్తు సర్ఫరా తదితర వాటికి రైతులు రూ. 20000లు నుండి రూ.30000లు విద్యుత్తు శాఖకు ఇచ్చుకోవాల్సిందేనని రైతులు తెలిపారు. రగులర్ విద్యుత్తు ఏఈ అందుబాటులు ఉండడం లేదని మండల కేంద్రంలో కార్యాలయానికి వెళ్తే సమాచారం ఇచ్చే నాథుడే ఉండరని కనీసం మీరెవరు, ఎందుకొచ్చారు, ఎక్కడి నుండి వచ్చారు, ఏమి పనిపై మా కార్యాలయానికి వచ్చారని విచారించేవారే లేరని, విద్యుత్తు బిల్లులు వసూలుకు మాత్రం ముందుంటారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఏఈ లక్ష్మిరెడ్డి వివరణ**

బాధత రైతుల చెప్పిన విషయాలను ప్రభాతవార్త ఆ శాఖ ఏఈ లక్ష్మిరెడ్డి దృష్టకి తీసుకెళ్ళగా ఇవన్ని గతంలో జరిగిండవచ్చన్నారు. నేను డి.హిరేహాళ్ ఏఈ గా 2023 జనవరిలో విధుల్లో చేరాన్నారు. పెండింగులోనున్న 22 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అప్లికేషన్లలో 8 ట్రాన్స్‌ఫార్మర్లు రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. పెండింగులో ఉన్న మరో 12 ట్రాన్స్‌ఫార్మర్లు త్వరలోనే రైతులకు మంజూరు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్‌కు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుకు అంత డబ్బు వసూలు చేయడంలేదని ఆయన తెలిపారు. బొమ్మనహాళ్ మండలం ఇన్‌ఛార్జ్ ఏఈ గా విధులు నిర్వహిస్తున్నందున మీటర్లు ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ పని ముగిసిన వెంటనే డి.హిరేహాళ్ రైతులకు అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. తన స్థాయిలో రిజిస్ట్రేషన్లు ఇతరత్రా పనులు పూర్తి అయిన ఏడిఈ, డిఈ ల స్థాయిలో పూర్తి కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

# హౌసింగ్ అంశంపై జిల్లా కలెక్టర్ సమీక్ష



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో హౌసింగ్ అంశంపై జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మిగతా 4 లో

# చిరుధాన్యాలతో ఆరోగ్యం

- జిల్లాకలెక్టర్ ఎం.గౌతమి - వారానికి ఒక రోజు మిల్లెట్ డే ప్రకటించుకోండి - బిపి, షుగర్ వాళ్లకు మిల్లెట్స్ ఎంతో ఉపయోగం






చిరుధాన్యాల వంటకాలను పరిశీలిస్తున్న కలెక్టర్ , చిరుధాన్యాలను కలెక్టర్‌కు తినిపిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో**

ఆరోగ్యకరమైన జీవితానికి అవసరమైన పోషకాలు అందించే చిరు ధాన్యాలు చిరుధాన్యాలు అని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అన్నారు. స్థానిక పంగల్ రోడ్డు వద్దనున్న టిటిడిసిలో నిర్వహించిన మిల్లెట్ మహోత్సవ్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారతదేశం చిరుధాన్యాల పుట్టినిల్లు అన్నారు. అయితే చిరుధాన్యాలకు ప్రజలు దూరం కావడం వల్ల ప్రతి పది మందిలో నలుగురు బిపి, షుగర్‌లతో బాధపడే పరిస్థితి వచ్చిందని, గతంలో కంటే ఎక్కువగా రక్తహీనత నేడు మహిళల్లో కనిపిస్తోందని అన్నారు. ఈ సమస్యలకు చిరుధాన్యాలే పరిష్కారమన్నారు. ప్రజలు వారంలో ఒకరోజు మిల్లెట్ డే గా కేటాయించుకుని కేవలం చిరుధాన్యాలతో తయారు చేసిన మిగతా 4 లో

# నిందితులకు శిక్ష... బాధితులకు న్యాయమే లక్ష్యం

## జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు





సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు , హాజరైన అధికారులు

**అనంతపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త, ప్రతినిధి**

నిందితులకు శిక్ష, బాధితులకు న్యాయమే లక్ష్యంగా పని చేయాలని పోలీసు సిబ్బందికి ఎస్పీ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఎస్ఐ, ఆ పైస్థాయి పోలీసు అధికారులతో ఎస్పీ నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు శిక్షలు పడేలా చర్యలు ఉండాలని అన్నారు. కేసులు వీడిపోకూడదని తెలిపారు. నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాల సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు జి.డిలు మిగతా 4 లో

# మండలంలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధుల మాటలు విని నియంతలుగా వ్యవహరిస్తున్నారు

- ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించకండి
- తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫైర్



మాట్లాడుతున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**యల్లనూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

మండలంలోని దంతలపల్లి గ్రామంలో ఉపాధి పనుల విషయంలో ఇరువర్గాల వారు ఘర్షణ పడ్డారు. దీంతో ఒక వర్గానికి చెందిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయగా మరొక వర్గంపై బెయిలబుల్ సెక్షన్ కింద కేసు నమోదు చేయడంపై శుక్రవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యల్లనూరు పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యల్లనూరు మండలంలో వైఎస్ఆర్ పార్టీ రావడానికి కార్యకర్తలు సాయశక్తులా పనిచేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత యల్లనూరు మండలంలో మిగతా 4 లో

# "జగనన్నకు చెబుదాం..." విజయవంతం చేయాలి

- గ్రీవెన్స్ కేసులు రీఓపెన్ కాకుండా చూడండి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:**

వచ్చే నెల మే 9వ తేదిన నిర్వహించనున్న "జగనన్నకు చెబుదాం..."కార్యక్రమాన్ని శ్రీసత్య సాయి జిల్లా నందు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులకు సూచించారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో శ్రీసత్యసాయి జిల్లా నుండి కలెక్టరేట్‌లో స్పందన వీసి హాలులో కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవరెడ్డి, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, అడిషనల్ ఎస్పి రామకృష్ణప్రసాద్, డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కలెక్టర్ జిల్లా అధికారునుల ఉద్దేశించి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను విధిగా లక్ష్యాల సాధనకు ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం... కార్యక్రమం ద్వారా ఏకకాలంలోనే ప్రజలనుండి వినతి స్వీకరించడం, అందుకు సంబంధించిన ఆమోద్యయోగ్యమైన అంశాలను పరిగణలోకి తీసుకొని పరిష్కరించడం లేదా ఆమోదించి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియను రాష్ట్ర ముఖ్యమంత్రి స్వీయ పరిశీలనలో సిఎంఓ స్థాయి నుండి నేరుగా సచివాలయాల పరిధిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నడిచేందుకు ప్రత్యేకంగా నియమించిన సీనియర్ లెవల్ ఐఎఎస్ అధికారులు నెలకు రెండు పర్యాయాలు జిల్లాలో పర్యటించి ఈ కార్యక్రమం అమలు తీరును పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిగతా 4 లో



హాజరైన జిల్లా స్థాయి అధికారులు

# విద్యా రంగం అభివృద్ధికి కృషి చేస్తాం

- కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్‌లీ




మాట్లాడుతున్న కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్

**పెనుకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

పెనుకొండ పరిసర ప్రాంతాల్లో విద్యా రంగం అభివృద్ధికి కృషి చేస్తామని కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ అన్నారు. పట్టణంలోని శ్రీపరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో కియా లైబ్రెరీ బ్లాక్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కబ్డాంగ్ లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త అధ్యాయాన్ని నెలకొల్పుతూ కియా లైబ్రెరీ బ్లాక్‌ను ప్రారంభించడం పట్ల కియా ఇండియా ఆనందంగా ఉందన్నారు. ఈ కళాశాలలో చదువుతున్న మిగతా 4 లో




కియాకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న విద్యార్థులు




నూతనంగా ప్రారంభించిన లైబ్రేరీ వద్ద విద్యార్థులు, కియా ప్రతినిధులు

## నివాళులు అర్పించి ఆర్థిక సహాయం



దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

**డి.హిరేహాళ్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న సభ్యులతో కలసి శుక్రవారం ఉదయం నాయకుల లింగమ్మ(70) భౌతిక కాయానికి పూలమాలువేసి నివాళుల అర్పించి ఆర్థిక సహాయం అందించారు. రాయదుర్గం పట్టణంలోని చెర్చి ప్రాంతంలో నివాసమున్న మృతురాలు అనారోగ్యంతో అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. కుటుంబ సభ్యులు ఆమె భౌతిక కాయాన్ని రాయదుర్గంలోని స్వగృహంకు తరలించారు. సమాచారం అందుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఆ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలసి ఆమె స్వగృహంకువెళ్ళి వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరుపున దహన సంస్కారాలకు రూ.5100లు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంటి పెద్ద ఇక లేరన్న దిగులు చెందకుండ ధైర్యంగా కుటుంబాన్ని ముందుకు నడిపించాలని మృతురాలి కోడలు ఇతర కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకుల పెన్నప్ప, కాంరేడ్ నాయకుల నాగరాజు, మిత్రులు పైగేరి హమాలీ యూనియన్ అధ్యక్షులు గురుమాల్ శ్రీనివాసులు, గాజుల భీమరాజు పాల్గొన్నారు.

## కొడికొండ చెక్‌పోస్టులో రోడ్డు ప్రమాదం



ప్రమాదంలో మృతి చెందిన ఐచర్ డ్రైవర్



ప్రమాద దృశ్యాలు

**చిలమత్తూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు 44వ జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఒకరు మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. బెంగుళూరు వైపు నుండి వస్తున్న ఐచర్ వాహనం అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లి అనంతపురం నుండి బెంగుళూరు వెళుతున్న కెఎస్ ఆర్టీసి (స్లీపర్‌కోచ్)బస్సును ఢీ కొనడంతో నార్పల మండలం సిద్దలాచర్లపల్లికి చెందిన ఐచర్ డ్రైవర్ వెంకటరాముడు అక్కడికక్కడే మృతి చెందాడు. కెఎస్ ఆర్టీసి బస్సులో వున్న కొంత మందికి స్వల్పగాయాలు కావడంతో బాగేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



మృతి చెందిన విద్యార్థి

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మండలంలోని ఒంటిమిద్ది గ్రామానికి చెందిన వెంకటరెడ్డి కూతురు ఇంటర్‌లో ఫెయిల్ అయినందుకు మనస్థాపము చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. విద్యార్థిని అనంతపురం నారాయణలో ఇంటర్ చదువుతుందని తెలిసింది ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇంటర్ విద్యార్థి అత్మహత్య

**రాయదుర్గం,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** కణెకల్ మండలం హనకనహాల్ గ్రామానికి చెందిన ఎం.మహేష్ (17) అనే ఇంటర్ విద్యార్థి ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందినట్లు ఎస్సై దుగ్గిరెడ్డి తెలిపారు.గ్రామానికి చెందిన శ్రీనివిసులు,రాయాంజనమ్మ కుమారుడైన మహేష్ ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అభ్యసిస్తు న్నాడు.ఇంటర్ పరీక్షలకు మహేష్ గైహాజరైనట్లు తెలిపారు.ఇంటర్ ఫలితాలు వెల్లడి కావడంతో విద్యార్థి తల్లిదండ్రులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించావా లేదా అని అడిగారు.పరీక్షలకుహాజరు కాలేదని విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు మందలించారు.తీవ్ర మనస్థాపానికి గురి అయ్యి గురువారం ఇంటిలో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందనట్లు ఆయన తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.



మృతి చెందిన విద్యార్థి

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన మంగళకర విద్యార్థులు

**కొత్తచెరువు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

ఇటీవల వెలువడ్డ ఇంటర్ ఫలితాల్లో పుట్టపర్తి మండలం జగరాజుపల్లిలోని మంగళకర జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటుకున్నట్లు కళాశాల కరస్పాండెంట్ సురేష్‌కుమార్ తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 392 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 332 మంది 85%తో ఉత్తీర్ణులయ్యారని , వీరిలో ఎంపిసినందు డి.ప్రశాంతి 972 మార్కులు, ఎం.రవీంద్ర 962, బైపిసిలో జి.యశోద 967, సౌమ్య 966, ఎంఇసిలో విశాఖ బురాని 948, కరిష్మా 925, సీనియర్ సిఇసిలో బి.అశ్విని 895, అనుష్కాపాండే 884 మార్కులతో తెలుగుమీడియం సిఇసిలో సి.వివేకానంద రెడ్డి 741 మార్కులు సాదించి ప్రతిభచాటుకున్నారన్నారు. అలాగే ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 298 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 243 మంది ఉత్తీర్ణతసాదించారన్నారు. వారిలో ఎంపిసిలో షెక్షావలి 455 మార్కులు, శ్రీవిద్య 451 మార్కులు, బైపిసిలో కె.పల్లవి 424,ఫర్జాన 416 మార్కులు సాధించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ సురేస్‌కుమార్, ప్రిన్సిపాల్ కె.జయచంద్రారెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

**ఆశాజనకంగా మోడల్ స్కూల్ ఫలితాలు :** పుట్టపర్తిరూరల్ పరిధిలోని ఎపి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల నందు ఈ నెల 26న వెలువడిన ఇంటర్ ఫిలితాలు ఆశాజనకంగా ఉన్నాయని ప్రిన్సిపాల్ రమేష్ తెలిపరు. ఇంటర్ మొదటి సంవత్సరం నందు 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 37 మంది 61%తో ఉత్తీర్ణులయ్యారని, మొదటి సంవత్సరం సిఇసిలో లక్ష్మిశరణ్య453 మార్కులు, శిరీష 431, ఎంపిసిలో పుష్పలత 413 మార్కులు, బైపిసిలో ఝాన్సీ 376 మార్కులు సాదించారన్నారు. అలాగే ద్వితీయ సంతవ్సరం ఫలితాల్లో మొత్తం 49 మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 55% ఉత్తీర్ణత సాదించారన్నారు. వారిలో బైపిసి నందు అనూష 802 మార్కులు, ఎంపిసిలో కిరణ్ కౌశిక్ 776 మార్కులు, సిఇసిలో తేజశ్విని 768 మార్కులు, చందు 745 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు.



ఇంటర్‌ఫలితాల్లో ప్రతిభ కనబరచిన మంగళకర జూనియర్ కళాశాల విద్యార్థులు

## నేడు పుట్టపర్తి రానున్న కలకత్త హైకోర్టు జడ్జి

**పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

భగవాన్ శ్రీసత్యసాయి బాబా సన్నిధిప్రశాంతి నిలయంకు శనివారం కలకత్త హైకోర్టు జడ్జి సుబ్రాఘోష్ రానున్నట్లు కలెక్టర్ కార్యాలయ అధికారవర్గాలు తెలిపాయి. ఆమె శనివారం ఉదయం 08:20 గంటలకు కలకత్త నుండి బయలుదేరి ఉదయం 11:00 గంటలకు బెంగుళూరు విమానాశ్రయం చేరుకుంటారని, అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా పుట్టపర్తి ప్రశాంతి నిలయంచేరుకొని శాంతిభవన్ అతిథి గృహంలో బసచేయనున్నట్లు తెలియజేశారు. ఆమె మే 7వ తేదివరకు ప్రశాంతి నిలయంలో బసచేస్తారని, ఎప్పుడు తిరుగు ప్రయాణం కానున్న వివరాలతో తదుపరి తెలియజేయడం జరుగుతుందన్నారు.

## జగనన్నఇళ్ళను త్వరగా పూర్తీచేయండి



సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపిడిఓ పి.వి.సిద్ధారెడ్డి

**కొత్తచెరువు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న లే ఔట్లలో జగనన్న ఇళ్ళను త్వలరోనే పూర్తీ చేసి పేదవాని సొంతింటికలను నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ పి.వి.సిద్ధారెడ్డి హౌసింగ్ఎఇరమణరెడ్డిలు తెలిపారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎఇ మాట్లాడుతూ, సంబంధిత పంచాయతీలలో జగనన్న ఇళ్ళను త్వరలోనే పూర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే జగనన్న గృహాలను ప్రారంభోత్సవ కార్యక్రమంను పెద్ద ఎత్తున నిర్వహించనున్నారని, ఇల్లు పూర్తయ్యేలా చూడాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిసె ంట్లు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 చలో రాజమండ్రి విజయవంతం చేయండి

**పుట్టపర్తిరూరల్,ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

ఎన్నికల్లో ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలు కొరకు రాజమండ్రిలో ఈ నెల 30వ తేదిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) నిర్వహించనున్న చలో రాజమండ్రి కార్యక్రమాని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బాబా ఫక్రొద్దీన్ కోరారు. జిపిఎఫ్ మొత్తంపై ప్రభుత్వ స్పష్టత లేదని, ఉద్యోగుల అర్జిత సెలవులు, డిఎలు ఇలా పలురకాల బకాయిలను ప్రభుత్వం సంవత్సరాల తరబడి చెల్లించకపోతుండడం, జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడం తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందన్నారు. అలాగే ఆర్థిక చెల్లింపుల చట్టం చేయాలని, రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాద్యాయ, పెన్షనర్ల న్యాయమైన సమస్యల సాధనకు నిర్ణయాత్మకమైన ఉద్యమంవైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నందు రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ఆర్.సూర్యనారాయణ, ఆస్కార్ రావులు ప్రకటిస్తారన్నారు. ఇప్పటికే ఒక జెఎసి ఉద్యంలో ఉందని, అవసరమైన ఐక్య ఉద్యమంవైపు పోకూడదనుకుంటే ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కావున ఈ డిమాండ్ల సాధనకు తొలి ప్రయత్నంగా రాజమండ్రికి తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు వి.బి.బాస్కర్ రెడ్డి, కార్యదర్శి బాబా ఫక్రొద్దీన్, కోశాధికారినారాయణ రెడ్డి నిర్వహక కార్యదర్శి రామచంద్రారెడ్డి, సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియజేశారు.

## భరత్‌రెడ్డి గెలుపుకు సూర్యనారాయణరెడ్డి విస్తృత ప్రచారం



తన కుమారుడు నారా భరత్‌రెడ్డి గెలుపుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్న నారా సూర్యనారాయణరెడ్డి

**బళ్లారి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ;** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారా భరత్‌రెడ్డికి మద్దతునిచ్చి ఆశీర్వదించి గెలిపించాలని కేపీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నారా సూర్యనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక కేఎస్ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న కోలాచలం కాంపౌండ్‌లో ప్రచారం చేపట్టిన నారా సూర్యనారాయణరెడ్డి ప్రజల్ని కలిసి నారా భరత్‌రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తన కుమారుడు నారా భరత్‌రెడ్డి టచ్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ స్థాపించి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఆర్థిక సహాయసహకారం అందించారని, బళ్లారి నగరంలో ఉన్న అన్ని సమాజాలకు చెందిన నిరుపేద ప్రజలకు, ఉత్తమ విద్యార్థులకు భరత్‌రెడ్డి సేవలు అందించారని, బళ్లారి నగరాన్ని పూర్తిగా గ్రీన్‌సిటీగా చేసేందుకు, స్వచ్ఛనగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. నగరంలో వెనకబడి ఉన్న మిల్లర్‌పేట, శ్రీరామ్‌పుర కాలనీ, ఉమాశంకర్‌కాలనీ, రూపనగుడి రోడ్డు, బాపూజీనగర్, చలువాదిగేరి తదితర ప్రాంతాల్లో ఆధునికరీతిలో మౌలిక సౌలభ్యాలను కల్పించి సుందర నగరంగా బళ్లారిని తీర్చిదిద్దడమే నారా భరత్‌రెడ్డి లక్ష్యమని చెప్పారు. ఆయన గెలుపుకు సహకరించాలని నారా సూర్యనారాయణరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో నారా సూర్యనారాయణరెడ్డిని ఆత్మీయంగా సన్మానించి అభినందించారు.

## ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సీపీఐ మద్దతు

**- రాష్ట్ర కార్యదర్శి సాతీసుందరేష్**



విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న సీపీఐ నాయకులు

**బళ్లారి, ఏప్రిల్28, ప్రభాతవార్త ;**

కర్ణాటక విధానసభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 215 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సీపీఐ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులకు భేషరతుగా మద్దతునిస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాతీసుందరేష్ తెలిపారు. నగరంలో శుక్రవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన, దేశంలో బీజేపీ నుంచి ప్రజలకు అపాయం ఉన్నదని, ఎటువంటి పరిస్థితిలోనూ ఇకపై బీజేపీ అధికారంలోకి రాకూడదు, అందుకే తాము ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వెన్నంటిగా మద్దతునిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏడు క్షేత్రాల్లో తమ సీపీఐ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు తెలిపిన ఆయన, మరో రెండు క్షేత్రాల్లో ఒక చోట సీపీఎం, మరొకచోట రైతుసంఘం సర్వోదయ పార్టీ అభ్యర్థికి మద్దతునిస్తున్నట్లు చెప్పారు. మిగిలిన చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులపరంగా సీపీఐ నాయకులు, పదాధికారులు విస్తృతంగా ప్రచారం చేపడతారని చెప్పెపరు. కేపీసీసీ కార్యదర్శి సత్యప్రకాష్, విష్ణుబోయపాటి, సీపీఐ జిల్లా నాయకుడు ఆదిమూర్తి, నాగభూషణ్‌రావు, సంతోష్, కట్టె బసవప్ప తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దృష్టితోనే కేఆర్‌పీపీ పార్టీలో చేరాం

**- బళ్లారి వీరశైవ విద్యావర్తక సంఘం సహ కార్యదర్శి దరూరు శాంతన్నగౌడ వెల్లడి**



కేఆర్‌పీపీలో చేరుతున్నట్లు ప్రకటిస్తున్న వీవీ సంఘం సహకారదర్శి దరూరు శాంతన్నగౌడ

**బళ్లారి, ఏప్రిల్28, ప్రభాతవార్త ;**

బళ్లారి సమగ్రాభివృద్ధి దృష్టితో తాను, తన మిత్రబృందం కేఆర్‌పీపీ పార్టీలో చేరుతున్నట్లు బళ్లారి వీరశైవ విద్యావర్తక సంఘం సహ కార్యదర్శి దరూరు శాంతన్నగౌడ తెలిపారు. నగరంలో శుక్రవారం పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన గాలి జనార్దన్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో నగరంలో ప్రముఖ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చి నిర్మించడంతో పాటు అనేక అభివృద్ధి పనులు చేశారని, ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని మోకా రోడ్డును కూడా డబుల్ రోడ్లుగా విస్తరించారని పేర్కొన్నారు. 900 ఎకరాల భూమిని బళ్లారి విమానాశ్రయం నిర్మించేందుకు రైతుల నుంచి స్వాధీన పరుచుకొని ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారన్నారు. గాలిజనార్దన్‌రెడ్డి బళ్లారిలో ఉండిఉంటే ఈపాటికి ఎయిర్ పోర్టు నిర్మాణం పనులు పూర్తి అయ్యి బళ్లారిలో విమానాల రాకపోకలు జనం చూస్తుండేవారని, అలాగే లక్ష్మిమిత్తల్, ఎన్ఎండీసీ కంపెనీ, బ్రాహ్మణి కంపెనీలకు చెందిన ఉక్కు ఫ్యాక్టరీలు ప్రారంభమయ్యేవని, మూడున్నర సంవత్సరాల అధికార వ్యవధిలో ఎవరూ చేయనటువంటి సాహసోపేత అభివృద్ధి పనులు గాలి జనార్దన్‌రెడ్డి చేశారని, ఆయన సతీమణి గాలి లక్ష్మిఅరుణ కేఆర్‌పీపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున తాము ఆమెకు మద్దతునిస్తూ కేఆర్‌పీపీ పార్టీలో స్వచ్ఛందంగా చేరినట్లు ప్రకటించారు. గాలి లక్ష్మిఅరుణ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంలో గోనాళ్ రాజశేఖర్‌గౌడ, యువశక్తిశాఖ కురిహట్టి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## జీన్స్ రాజధానిగా బళ్లారిని చేస్తాం

**- బళ్లారి రోడ్ షో సభలో ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ**





మోతీ సర్కిల్‌లో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తున్న దృశ్యం ,బళ్లారిలో ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ రోడ్ షో దృశ్యం

**బళ్లారి, ఏప్రిల్28, ప్రభాతవార్త ;**

బళ్లారి గురించి నాకు తెలుసు... బళ్లారి జనం గురించి నాకు తెలుసు. బళ్లారి ప్రజల్లో స్నేహభావం చూశా. మతసామరస్యం చూశా. సౌమ్యులైన బళ్లారి ప్రజలంటే నాకెంతో ఇష్టం. ముఖ్యంగా బళ్లారి జీన్స్ దుస్తులంటే మరింత ఇష్టం ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ అన్నమాటలివి. శుక్రవారంనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా బళ్లారికి వచ్చిన రాహుల్‌గాంధీ తొలుత టీబీ శానిటోరియం నుంచి ప్రత్యేక వాహనంలో రోడ్డు షో ర్యాలీలో పాల్గొన్నారు. దారి పొడుగునా ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ కాంగ్రెస్ అభ్యర్థులు నారా భరత్‌రెడ్డి, బి.నాగేంద్రలను పక్కన పెట్టుకుని వారికి ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ కనిపించారు. రోడ్‌షో కౌల్‌బజార్ మొదటి రైల్వేగేటు వరకు కొనసాగింది. అనంతరం ఆయన మోతీ సర్కిల్ ప్రాంతంలో వేదిక వద్దకు చేరుకున్నారు. వేలాది సంఖ్యలో పాల్గొన్న జనసమూహాన్ని చూసి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజలకు చేతులు ఊపి నమస్కరించారు. అనంతరం వేదికపై ప్రసంగం ప్రారంభించారు. బళ్లారి జీన్స్ పరిశ్రమను తాను జోడో పాదయాత్ర సందర్భంలో చూశానని తెలిపారు. జీన్స్ దుస్తుల పరిశ్రమలో ఉన్న కార్మికుల సమస్యలు, కష్టనష్టాలు తెలుసుకున్నట్లు తెలిపిన రాహుల్‌గాంధీ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే వచ్చే ఐదేళ్లలో రూ.5 వేల కోట్లతో జీన్స్ ఇండస్ట్రీస్ పార్కును ఏర్పాటు చేసి, మేడ్ ఇన్ బళ్లారి జీన్స్ అనే ఖ్యాతిని బళ్లారికి తీసుకొచ్చేలా కృషి చేస్తానని, బళ్లారిని జీన్స్ రాజధానిగా చేసే సంకల్పం తనదని, వేలాది జనం కరతాళ ధ్వనుల మధ్య తెలిపారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో బళ్లారి జీన్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా కానున్నదని తెలిపిన ఆయన, కర్ణాటకలో ఏ ప్రభుత్వం ఏర్పడాలి అనేది మీరు నిర్ణయించాల్సి ఉన్నదని తెలిపిన ఆయన, రాష్ట్రంలో బీజేపీ అవినీతి, అక్రమాల ద్వారా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వం ఏర్పరిచిందని, 40 శాతం కమీషన్, ఇతరత్రా లంచాలకు దిగజారింది. కావునా ఈ ప్రభుత్వంపై మీకు ఎటువంటి అభిప్రాయం ఉన్నదో... దానిని ఈ ఎన్నికల్లో ఓటు ఆయుధంతో నిర్ణయం చెప్పాలని పిలుపునిచ్చారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గృహలక్ష్మితో పాటు పలు గ్యారెంటీ యోజనలను జారీలోకి తీసుకురానున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తామని, కాంగ్రెస్ గ్యారెంటీ యోజనలను కూడా తక్షణమే జారీలోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఇంతకముందు అవినీతికి కేంద్రంగా బళ్లారిని చేసుకున్న వ్యక్తులు దేశంలో అధికంగా బళ్లారి జిల్లాలో ఉన్న ప్రకృతిని కొల్లగొట్టారని, కావునా బళ్లారిలో మార్పు కోరి ఎన్నికల్లో తమ తీర్పు ప్రకటించాలని చెప్పారు. ప్రధాని మోదీ వెళ్లిన ప్రతిచోట అబద్ధాలు చెబుతున్నారు. రూ.15 వేలు ప్రజల ఖాతాలకు ఇంతవరకు పడలేదని, బ్లాక్ మనీ నియంత్రణకు నోట్ల బ్యాండ్ చేశారు. ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో ఆర్టికల్ 371జే జారీలోకి తీసుకొచ్చింది తమ కాంగ్రెస్ అని తెలిపిన ఆయన, దీనికి గతంలో బీజేపీ నాయకులు వాజ్‌పేయి, అధ్వానా వ్యతిరేకించారని, ఆర్టికల్ 371జే జారీతో 50 వేల ఈ ప్రాంతపు నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయని, లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం, ప్రయోజనం లభించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దేశంలో బీజేపీ హింసను ప్రేరేపిస్తున్నదని ఆరోపించిన ఆయన, సంఘ సంస్కర్త, మహాదార్శనికుడు బసవన్నలాంటి మహాపురుషుల అడుగుజాడల్లో, ఆయన తత్వ సిద్ధాంతాలతో కాంగ్రెస్ రాష్ట్రంలో అడుగులు వేస్తుందని చెప్పారు. ఇదే సందర్భంలో బళ్లారి సిటీ క్షేత్రం అభ్యర్థి నారా భరత్‌రెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు చేసిన పుణ్యమేమో ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ గెలిచిన క్షేత్రంలో తాను పోటీ చేస్తుండడం ఆనందంగా ఉన్నదని, అఖండ బళ్లారి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలిచి తీరుతుందని చెప్పారు. అవినీతిరహిత బళ్లారిని నిర్మించేందుకు తనకు ఆశీర్వాదం ఇవ్వాలని హాజరైన ప్రజల కరతాళ ధ్వనుల మధ్య చెప్పారు. రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బి.నాగేంద్ర మాట్లాడుతూ బీజేపీ ఈసారి ఎందుకో గజగజ వణికిపోతున్నదని, అవినీతి ప్రభుత్వాన్ని పీకి పారేసేందుకు మీరంతా పణంగా పెట్టాలన్నారు. 1999 మాదిరిగా జిల్లాలోని అన్ని క్షేత్రాల్లో గెలుపు సాధించి తీరుతుందని చెప్పారు. పార్టీ నాయకులు రణజీత్‌సుర్జీవాలా, అల్లం వీరభద్రప్ప, మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప, అల్లం ప్రశాంత్, ఆంజనేయులు, విష్ణుబోయపాటి, కాంగ్రెస్ కార్పొరేటర్లు, పదాధికారులు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్‌నాసీర్ హుసేన్ వేదికపై అతిథులకు స్వాగతం పలికి రాహుల్‌గాంధీ హిందీ ప్రసంగాన్ని కన్నడభాషలోకి తర్జుమా చేసి ప్రజలకు వినిపించారు. రాహుల్ ప్రసంగం జరుగుతుండగా, వర్షం కురవడంతో ప్రజలు కొంతసేపు ఉక్కిరిబిక్కిరి అయినా రాహుల్‌గాంధీ వర్షం తగ్గుతుంది, నా ప్రసంగం వినాలని చెప్పగా, వారంతా అలాగే కూర్చుండిపోయారు. అనంతరం వర్షం తగ్గుముఖం పట్టడంతో రాహుల్‌గాంధీ ప్రసంగం కొనసాగింది.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

**- మరింత రాణించాలన్న ప్రధానోపాధ్యాయులు యం.రామమోహన్**



ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

**ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14న కాకినాడకు చెందిన క్రియ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆమిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాదిరి పార్లమెంటు, వ్యాసరచన, వక్తృత్వ, మ్యాప్ పాయింటింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు క్రియ సంస్థ జారీ చేసిన సర్టిఫికేట్లను అందజేశారు. స్థానిక పాఠశాలలో శుక్రవారం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యం.రామమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలను అందించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యం.రామమోహన్ మాట్లాడుతూ పాఠశాలో సైన్సు ప్రదర్శనలు, బైక్‌పై ప్రయోగశాల, ఎన్ఎంఎంఎస్, సూపర్-60 కార్యక్రమాల వల్ల విద్యార్థులు మంచి ప్రేరణ పొందారన్నారు. కాకినాడకు చెందిన క్రియ సంస్థ పోటీలు నిర్వహించడానికి తమ పాఠశాలను ఎంపిక చేసుకొని విద్యార్థులను ప్రోత్సహించడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, రమణమ్మ, బండి శ్రీనివాసులు, అజయ్‌కుమార్, పద్మజ, రేణుకాదేవి, సురేష్ గుప్త, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## 30న ఉరవకొండలో హరిజనుల అత్యవసర సమావేశం

**-కరపత్రాలు విడుదల చేసిన గాంధీ హరిజన హాస్టల్ బాధ్యులు**

**ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ గాంధీ హరిజన హాస్టల్‌లో ఈనెల 30వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే అత్య వసర సమావేశానికి ఉరవకొండ తాలుకా లోని హరిజనులందరూ తరలిరావాలని శ్రీ గాంధీ హరిజన హాస్టల్ బాధ్యులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఆవరణంలో సమావేశం కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గాంధీ హరిజన హాస్టల్ స్థలం సర్వే నంబర్ 533బి1లో 1.04 సెంట్లు, 533సిలో 83 సెంట్ల భూమిని ఎవరి పేరుమీద రిజిస్ట్రేషన్ చేయాలని అంశంపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. 2018 నుండి ఈ స్థలం హరిజనులకు దక్కాలని సమైఖ్యంగా ఎన్నో పోరాటాలుచేసిన ఫలితంగా జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు ఆర్‌హెచ్ ప్రకారం వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించడం జరిగిందన్నారు. దీంతో రెవిన్యూ అధికారులు అప్పటి కార్యదర్శి శిలార్ అబ్దుల్ రజాక్ సాహెబ్ మరణించినందున మరొక వ్యక్తి ఆధార్ కార్డు నంబర్‌కు లింక్ చేయాలని చెప్పారని తెలిపారు. ఈ విషయమై చర్చించి తగు నిర్ణయం తీసుకోవడానికి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన



గవిమఠం ఆవరణంలో రోగులను పరీక్షిస్తున్న ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి డాక్టర్ ఎస్.యండి.షఫీ

**ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** ఉరవకొండ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని డి.ఎడిసన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, గవిమఠం ఆవరణం వీరశైవ నగర్‌లో నిర్వహించిన ఉచిత ఆయుర్వేవ వైద్య శిబిరాలకు విశేష స్పందన కనిపించింది. సీనియర్ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఎస్.యండి.షఫీ విద్యార్థులు, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి పాఠశాలలో 600 మంది విద్యార్థులకు, వీరశైవనగర్ ప్రాంతంలో 215 మంది రోగులకు ఉచితంగా వివిధ రోగాలకు ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.యండి.షఫీ మాట్లాడుతూ పచ్చికూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పోషక విలువలుగల ఆహారం తీసుకోవాలని వాటితో వ్యాధి నిరోధకశక్తి లభిస్తుందన్నారు. తద్వారా చికున్‌గున్యా, డెంగ్యూ, కరోనా, ఇన్‌ఫ్లూయంజా రాకుండా చేయవచ్చన్నారు. బ్రహ్మముహూర్త కాలమైన ఉదయం లేచి యోగా, ధ్యానం, ప్రాణాయామ ం చేయాలని, తద్వారా హ్యాపీ హార్మోన్లు కేంద్ర నాడీ మండలంలో డోప్మామిన్, సిరోటోనిన్, మెలటోనిన్, ఎండామిన్స్ అనే హార్మోన్లు విడుదలై వాటి ద్వారా ఎల్లప్పుడూ చిరునవ్వుతో సంతోషంగా ఉండటమే కాకుండా బాగా చదువుకోవడంతోపాటు ఆటల్లో పాల్గొనవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, కాంపౌండర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సర్వే నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**-పర్యవేక్షించిన ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ**

**ఉరవకొండ, ఏప్రిల్ 28 ప్రభాత వార్త :** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీ ర్లు ప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ పర్యవేక్షణలో వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఆరోగ్య సూత్రాలు తెలియజేస్తూ ఇంట్లో ఎవరైనా మానసిక, శారీరక అనారోగ్యంతో బాధపడుతు న్నారా, ఎంతకాలం నుండి అనారోగ్యంతో ఉన్నారన్న విషయమై ఆరా తీసి వారు ఆనందంగా జీవించడానికి అవసరమైన సలహాలు, సూచనలు అంద జేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ట్రిపుల్ యియియ విభాగాధిపతి, ప్రముఖ సైక్రియాటిస్టు వై.సురేష్‌బాబు, సాధారణ శాఖాధిపతి ఎన్.అలీహాఫ్ హుస్సేన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వెంకటేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయండి

**- మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పార్టీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లష్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లు, పంచాయతీ వార్డు అధ్యక్షులకు ఆర్‌టిఎస్ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, పార్టీ ఆదేశాల మేరకు ఇప్పటి వరకు అన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. అదే విధంగా ముమ్ముందు చేపట్టే కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, దాడులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలన్నారు. 2024లో టిడిపి గెలుపే లక్ష్యాంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రజల్లో పార్టీ పట్ల మంచి స్పందన ఉందని, కష్టపడితే గెలుపు సాధ్యమన్నారు. మనం చేపట్టే కార్యక్రమాలు రాష్ట్రంలోనే నియోజకవర్గం మొదటి స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని బిజెపి ప్రభుత్వం రక్షించడాన్ని వ్యతిరేకిస్తున్నాం - ఏఐఎస్ఏ నాయకులు మంజునాథ్

రాప్తాడు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉన్నటువంటి ఫాదర్ ఫెర్రర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేసిన ఏఐఎస్ఏ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మూడు రోజులుగా, దేశంలోని అత్యంత అలంకరించబడిన మల్లయోధులలో కొంత మంది వీధుల్లో ఉన్నారు. న్యాయం కోరే ప్రయత్నం లో ఢిల్లీ యొక్క క్షమించరాని వేడి-వేవ్‌ను ధైర్యంగా ఎదుర్కొన్నాము. బిజెపికి చెందిన బ్రిజ్ భూషణ్ శరణ్ నేతృత్వంలోని డబ్ల్యూఎఫ్ఐ లైంగిక దుష్ప్రవర్తన, అధికార దుర్వినియోగం నుంచి తమ క్రీడను కాపాడుకోవడానికి రెజ్లర్ల బృందం మూడు రాత్రులు దేశం నడిబొడ్డున ఫుట్‌పాత్‌పై గడిపారు. ఈ ధైర్యవంతులైన మల్లయోధులు విపరీతమైన వేధింపులను, మానసిక హంసను, సామాజిక బహిష్కరణను ఎదుర్కొంటున్నారు. ఇకపై అన్యాయాన్ని భరించడానికి నిరాకరించి నందున వారి మొత్తం వృత్తిని నాశనం చేసే ప్రమాదం కూడా ఉంది. బ్రిజ్ భూషణ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన వారిలో దేశానికి అవార్డులు తెచ్చి, మనల్ని గర్వపడేలా చేసి, ప్రపంచ రెజ్లింగ్ మ్యాప్‌లో భారతదేశాన్ని బలీయమైన శక్తిగా నిలిపిన సీనియర్ రెజ్లర్లు కొందరు ఉన్నారు. 2016 ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్, దీన్ని సాధిం చిన మొదటి మహిళా రెజ్లర్. ఫీట్ ఆసి యా, కామన్‌వెల్త్ క్రీడల పతక విజేత వినేష్ ఫోగల్, ఒలింపిక్ పతక విజేత బజరంగ్ పునియా, అనేక మంది మల్లయోధులు తమ రక్తాన్ని, చెమటను, కన్నీళ్లను తమ క్రీడకు సేవలో ఉంచారు. ఈ పోరాటం వారిలో ఒకరు ఇలా అన్నారు. తమ స్వార్థానికి న్యాయం జరగాలని డిమాండ్ చేయడమే కాదు, అన్ని తరాల క్రీడాకారులు, వారి తరువాత వచ్చే మహిళల కోసం పైన ఉన్న బహిరంగ ఆకాశం గానీ, కింద ఉన్న భూమిగానీ వారిని అబ్బుపరచదు, వారు భారదేశ రైతుల కుమారులు, కుమార్తెలు, వారికి న్యాయం జరిగిన తర్వాత మాత్రమే వారు విశ్రాంతి, ఏడుగురు రెజ్లర్లు కన్నాట్ ప్లేస్ పోలీస్‌స్టేషన్‌లో బ్రిజ్ భూషణ్ శరణ్‌పై లైంగిక వేదింపుల ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారులను అడ్డుకునే ప్రయ త్నంలో ఉన్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో లోకేష్, నవీన్, శివశం కర్, మధన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐఎస్ఏ నాయకులు మంజునాథ్ తదితరులు

## కోర్ట్ రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యోన్నతి కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

స్థానిక కోర్ట్ రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుళ విద్యోన్నతి వేడుకలు ఘనంగా జరనిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏజి ఎం సుబ్బారెడ్డ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలను ఆనందపరిచే ఇలాంటి వేడుకలను చేసి వారిలో నూతన ఉత్సాహాన్ని కలగజేయడం ద్వారా వారు మరింత ఇష్టంతో చదువుపైన శ్రద్ధ పెట్టగలరని తెలిపారు. అనంతరం 5వ తరగతి నుంచి 6వ తరగతికి విద్యోన్నతి కార్య క్రమం ద్వారా విద్యార్థులందరికీ పట్టాలు ప్రదానం చేశారు. పిల్లల యొక్క ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు వచ్చిన అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, డీన్లు రిషి బాల అప్పలనాయుడు, అకాడమిక్ కోఆ ర్డినేటర్ శ్రీనివాసరావు, ఏఓ గోపాల్, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజా, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీరజ,భారతి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



విద్యోన్నతి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## ఈ నెల 30న బేస్ బాల్ సీనియర్స్ జిల్లా జట్టు ఎంపిక

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో

కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 30న ఉదయం 9 గంటలకు బేస్ బాల్ అసోషియేషన్ వర్కింగ్ ఉమ్మడి అనంతపురం జిల్లా బేస్ బాల్ సీనియర్స్ పురుషులు, స్త్రీల ఎంపిక పోటీలు స్థానిక అనంతపురం పట్టణం ఆర్ట్స్ ప్రెసిడెంట్ చంద్రమోహన్‌రెడ్డి, కార్యదర్శి నరసింహనాయక్ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలియజేశారు. కావున ఆసక్తి గల సీనియర్ విభాగం క్రీడాకారులు ఆధార్ కార్డు వెంట తీసుకుని హాజరు కావాలని తెలియజేశారు. ఇక్కడ ఎంపిక అయిన జిల్లా జట్టు మే నెల 13/05/2023 నుంచి 15/05/2023తేదీలలో అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మిగతా వివరాల కోసం 9959847080, 9347217905 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## అండర్ 23 క్రికెట్ జట్టు ఎంపిక

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 28 నుంచి మే 4 వరకు నిర్వహించనున్న అండర్ 23 వన్‌డే జట్టును ఎంపిక చేశారు. ఈ టోర్నమెంట్ అంతర్ జిల్లాల క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అండర్ 23 వన్ డే టీం ఎసిఎ సౌత్‌జోన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎడిసిఎ సెక్రెటరీ కె.మధు ఆచారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో భాగంగా అనంతపురం ఆధ్వర్యంలో కెప్టెన్ బి.సంతోష్ టీంను ఎంపిక చేశారు. ఈ టీంలో..ఎంకె.దత్తరెడ్డి (డబ్ల్యూకె అండ్ ఆర్‌హెచ్ ఓబి), ఎ.అర్జున్ తెండుల్కర్ (ఆర్‌హెచ్‌ఓబి), ఇ.మహీంద్రారెడ్డి (ఆర్‌హెచ్ ఎంఓబి), టి.ప్రదీప్‌రెడ్డి (ఆర్ఎఎంపి), ఎం.దీపక్ (ల్యాంప్), బి.యోగ నంద(ఎల్‌హెచ్‌ఓబి), డి.ఖాదర్‌వలి (ఆర్‌హెచ్ ఎంఓబి), ఎస్.కమిల్ (ఎల్ఓఎస్, జి.శ్రీనివాస్ (ఎల్ఓఎస్), రోహిత్ రోషన్ (ఆర్‌హెచ్ ఎంఓబి), విగ్నేష్ దినకర్ (ఆర్ఎఎంపి), చైత్ర వర్ధన్ (ఆర్‌హెచ్‌ఓబి), కె.ప్రశాంత్ (ఆర్‌హెచ్ ఎంఓబిఎం.జై క్రిష్ణ (ఎల్‌హెచ్ఎంఓబి), జయంత్ క్రిష్ణ (ఆర్‌హెచ్ ఎంఓబి), స్టాండ్‌బై జీవన్ సాహిత్ (ఆర్ఎఎంపి), రేవంత్‌రెడ్డి (ఆర్‌హెచ్ ఎంఓబి) వికాస్ (ఎల్ఓఎస్) ఆరిఫ్ రాజా (ఆర్ఎఎంపి), ఎంకె.లోహిత్ సాయి కిషోర్ (ఆర్ఓఎస్), వెంకట్ లోకేష్ (ఆర్‌హెచ్ ఎంఓబి) తదితరులు ఉన్నారు.

## పివికెకె ఎంబిఏ విద్యార్థుల ప్రతిభ

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రంపేట, అనంతపురంలోని పివికెకె ఎంబిఏ కళాశాల విద్యార్థులు ఈ నెల 27వ తేదిన పుట్టపర్తిలోని సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి మేనేజ్ మెంట్ సదస్సులో ప్రతిభ కనబర్చి ప్రథమ-ద్వితీయ బహుమతి పొందారు. ఈ సందర్భంగా ఎంబిఏ విభాగాధిపతి డా.రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదిన పుట్టపర్తిలోని సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో విజయోత్సవ్-2కె23 పేరిట నిర్వహించిన జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ దస్సులో పివికెకె ఎంబిఏలో మొదటి సంవత్సరం చదువుతున్న సుకన్య, రంగనాథ్‌కు హెచ్ఆర్ ఈవెంట్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేష న్‌కు ప్రథమ బహుమతి, మార్కెటింగ్ ఈ వెంట్‌లో యాడ్ మేకింగ్‌కు అరవింద్, అనుషలకు ద్వితీయ లభించిందని, ఇలాంటి సాంకేతిక సదస్సులలో పాల్గొనటం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత మెరుగుపడుతుందని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్, అధ్యాపకులు షబానా, శ్రీకాంత్ తదితరులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.



బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులతో కళాశాల చైర్మన్

## మిస్సమ్మ స్థలంలో ప్రజా ఆసుపత్రి నిర్మించాలి - అధికార ధన బలంతో కబ్జా చేస్తున్నారు సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

కోట్లు రూయలు విలువ చేసే స్థలాన్ని కబ్జా కోరలు నుంచి ప్రజలు కాపాడుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి కోరారు. శుక్రవారం నగర నడిబొడ్డున కోట్లాది రూపాయల క్రైస్తవ మిషనరీ స్థలాన్ని అధికార, ధనబలంతో అక్రమించుకోవాలని చూస్తున్న వారిని కఠినంగా శిక్షించి, స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ జేఏసి ఆధ్వర్యంలో మిస్సమ్మ స్థలంలో పర్యటించి విలేకరుల సమావేశంలో సాకే హరి మాట్లాడారు. స్వాతంత్ర్యానికి మునుపు ఎలిజిబిత్ రాణి వంశస్తులు 6.67 ఎకరాల విలువైన భూమి ఉండేదని నగరం అభివృద్దికి చెందే క్రమంలో భూ మికి నకిలీ పత్రాలు సృష్టించి ఫోర్జరి సంతకాలతో డబ్బులిచ్చి 2007 సంవ త్సరంలో రిజిస్టర్ పొందారన్నారు. మిస్సమ్మ స్థలం ప్రజలకు దక్కాలని వామపక్ష, ఎంఎల్ పార్టీలు, ప్రజా సంఘాలు ఉద్యమాలు చేస్తున్నాయన్నారు. ఎప్ప టికైనా ప్రజలకే దక్కే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు తూర్పింటి మల్లికార్జున, భూదేదు ఓబుళపతి, రేకలకుంట రామాంజినేయులు, భూదేదు మల్లికార్జున, రామకృష్ణ ప్రతాప్, ఆది తదితరులు పాల్గొన్నారు.

## వాసవిమాత జయంతి సందర్భంగా ప్రజలకు మజ్జిగ అందజేత

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక సప్తగిరి సర్కిల్‌లో శుక్రవారం గోవిందా వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో ఆర్యవైశ్య కుల దేవత అయినటువంటి వాసవి జయంతి సందర్భంగా దాదాపు 800 మందికి ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆళ్లగడ్డ రామ్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా వాసవి జయంతికి వివిధ అనంతూర్ ప్రాంతాలను ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. అలాగే ఆదివారం వాసవి జయంతి రోజు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా శ్రీ కన్యక పరమేశ్వరి దేవస్థానానికి వెళ్లి అమ్మ ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రమణ, వెంకటకృష్ణ, రమేష , చంద్రమౌళి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగను అందజేస్తున్న దృశ్యం

## పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడవద్దు - రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ఇంటర్ పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు మానసిక ఆందోళనతో కలత చెంది ఆత్మహత్యలకు పాల్పడడం చాలా బాధాకరం అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ విచారం వ్యక్తం చేశారు. కలెక్టర్, ఎస్పి, ఉన్నతాధికారులుగా ఉన్నవారు కూడా ఏదో ఒక పరీక్షలలో ఫెయిల్ అయినవారే అని గుర్తు చేశారు. ఎంతో ఉజ్వల భవిష్యత్ విద్యార్థులకు ఉందని, క్షనికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా సప్లిమెంటరీ పరీక్ష ఉంటుందని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇలాంటి సంవత్సరంలో తల్లిదండ్రులు బాసటగా నిలవాలని, ఉపాధ్యాయులు సరైన సూచనలు ఇచ్చి సప్లిమెంటరీ పరీక్షలకు విద్యార్థులకు సిద్ధం చేయాలని కోరారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ప్రైమరీ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ఆర్టిసి బస్టాండ్ సమీపంలోగల శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం ఎటిపి 7 బ్రాంచ్‌లో ప్రిన్సిపాల్ పర్వీస్ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో ప్రైమరీ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏజిఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఇంత దిగ్విజయంగా పూర్తి అవ్వడానికి నిరంతరం కృషి చేసిన అధ్యాపక బృందానికి పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకున్న పిల్లల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రమోహన్, ప్రైమరీ జోనల్ ఇన్‌చార్జ్ పూజ, ప్రైమరీ ఇన్‌చార్జ్ మాధవి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ కోమలి, ఇతర అధ్యాపక బృందాలు పాల్గొన్నారు.

## మోక్షిత్ పాఠశాలలో కన్వొకేషన్ డే-23 సంబరాలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

స్థానిక విన్సెంట్ ఫెర్రర్ నగర్‌లోని మోక్షిత్ పాఠశాలలో కాన్వొకేషన్‌డే-23 వేడుకలు అట్ట హాసంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో నర్సరీ ఎల్‌కెజి, యుకెజి పిల్లలకు వారు తమ చదువును పూర్తి చేసుకున్న సందర్భంగా పిల్ల లందరికీ కోర్స్ కంప్లీషన్ సర్టిఫికెట్లను పాఠశాల కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. నేటి బాలురే రేపటి పౌరులు అని అలాగే ఈ చిన్న పిల్లలు రాబోయే రోజుల్లో అంచలంచెలుగా ఎదగాలని దానికి మోక్షిత్ స్కూల్ ఎంతగానో సహకరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వై.లక్ష్మిసుబ్బారెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మోక్షిత్ పాఠశాలలో కాన్వొకేషన్‌డే నిర్వహిస్తున్న దృశ్యం

## జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్త్రీ, పురుషుల జట్ల ఎంపిక

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో స్త్రీ, పురుషుల జట్లు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ అనంతపురంజిల్లా కార్యదర్శిచందన అన్వర్ బాషా తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియ అనంతపురం నగరంలోని స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో మే 2వ తేదిన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికకు హాజరు అయ్యే క్రీడాకారులు ఆధార్‌కార్డు, 200 ప్రవేశ రుసుముతో ఉదయం మే 2న 9 గంటలకు మైదానంలో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు నెల్లూరులో 8, 9న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అనంతపురం నుంచి ఎంపికైన క్రీడాకారులు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోందని జిల్లా కార్యదర్శి తెలిపారు.

## రైతులందరు ఈకేవైసీ.పిఎంకీసాన్ నమోదు చేసుకోవాలి ఏఓ వెంకటేశ్వరప్రసాద్.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని రైతులందరు తప్పకుండా ఈకేవైసీ, పిఎంకీసాన్ ఆర్‌బికేల్లో నమోదే చేయించుకోవాలని ఏఓ వెంకటేశ్వరప్రసాద్,మండల వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సుబ్బారెడ్డి రైతులకు తెలిపారు. శుక్రవారం అనంత రూరల్ మండలంలోని కందుకూరు, ఉప్పరపల్లి, ఆకుతోటపల్లిలోని రైతులతో సమావేశంలో ఏఓ వెంకటేశ్వరప్రసాద్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 29 శనివారంతో ఈకేవైసీ,పిఎం కీసాన్ నమోదు కార్యక్రమం ముగుతుందని కావున ఇంక ఎవరైన పేర్లు నమోదు చేసుకోని రైతులు ఉంటే తప్పకుండా శనివారం రైతు పాసు బుక్,ఆధార్ కార్డులను తీసుకుని రైతు భరోసాలకు వెళ్ళి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సావిత్రి శ్రీనివాసులు,ప్రశాంత్‌కుమార్, ఏఈఓ మురళి,విఏఏ పద్మావతి,విహెచ్ఏ లక్ష్మిదేవి, గ్రామ వ్యవసాయ సలహ మండలి సభ్యులు, రైతులు హజరైయ్యారు.



రైతులతో సమావేశం నిర్వహిస్తున్న ఏఓ వెంకటేశ్వరప్రసాద్.

## ఘనంగా టీడీపీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆది జన్మదిన వేడుకలు

శింగనమల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి ఎం.ఆ దినారాయణ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివా సులు జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆది నారాయణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి బ్యాళ్ల సుదర్శన్, బిసి సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి బండి పరుశురామ్, బిసి సెల్ శింగనమల నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి, బెస్త సాధికార సంస్థ పార్లమెంట్ అధ్యక్షులు బెస్త అమర్‌నాథ్, జనగామి శివ, తోట రమేష్, నాగభూషణం, సోము తదితరులు పాల్గొన్నారు.



ఆదికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దండు శ్రీనివాసులు

# నేడు పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించండి - అనంతపురం డీఈఓ ఎం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ఏపీ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 29వ తేది పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా సమావేశాలను నిర్వహించి విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అందజేయాలన్నారు.

అందుకుగాను ఉపాధ్యాయులు తన సబ్జెక్టుకు చెందిన విద్యా ర్థుల ప్రగతిని విశ్లేషించి, వివరణాత్మకంగా నివేదికలు సిద్ధం చేసుకుని ముం దుగానే సమీక్షించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి యొక్క విద్యా, విద్యేశర, స హాపాఠ్య అంశాలలోని ప్రగతిని, సామర్థ్యాలను, వారు ఏఏ అంశాలలో వెనుకబడ్డారో మెరుగు పరుచుకోవటానికి తల్లిదండ్రులకు సూచనలు ఇవ్వాలన్నారు. సమావేశ సమయంలో ఆరోగ్యకరమైన విషయాలపట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సమావేశంలో మాస్కులు ధరించటం, భౌతిక దూరాన్ని పాటించడం, శానిటైజర్లను అందు బాటులో ఉంచటం లాంటి జాగ్రత్తలు పాటించాలన్నారు. డివైఈఓలు, ఎంఈఓలు, హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్ అందరూ ప్రమోషన్స్ జాబితాల తయారీ సంబంధిత రిజిస్టర్, పోర్టల్‌లో మార్క్స నమోదును పర్యవేక్షించవలసిందిగా కోరారు.

# మోడీని గద్దె దింపండి - దేశాన్ని కాపాడండి

పెద్దవడుగూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మండలంలోని కిష్టిపాడు గ్రామంలో సిపిఐ ప్రచారభేరి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారా యణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడుయాదవ్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ గ్రామంలో శుక్రవారం ప్రచారభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణరెడ్డి, వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ మోడీని గద్దె దింపుదాం దేశాన్ని కాపాడుకుందామనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమమే ప్రచారభేరి కార్యక్రమన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని పేదరికం రూపుమాపుతామని విదేశాల్లో మూలుగుతున్న నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేస్తామని డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గిస్తామని, సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగాన్ని పారద్రోలుతామని ప్రజలకు ఇచ్చిన హామి అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాల వల్ల నిత్యావసరసరుకుల ధరలు, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగి సామాన్యప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విశాఖ ఉక్కు, ప్రత్యేకహోదా, విభజన హామీలు, ప్రత్యేక రైల్వేజోన్, రాజధాని అంశాలపై కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దేశంలోని భారీ పరిశ్రమలను అంబానీలకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టిందన్నారు. మోడీ ప్రభుత్వ ప్రజవ్యతిరేక మతోన్మాద నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు చేస్తున్న పోరాటాలకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, ఎఐటియుసి మండల అధ్యక్షులు హుసేన్‌పీరా, కిష్టిపాడు శాఖ కార్యదర్శి అల్లాబకాష్, అప్పేచెర్లశాఖ కార్యదర్శి నారాయణస్వామి, కొండుపల్లిశాఖ కార్యదర్శి ఆదినారాయణయాదవ్, సిపిఐ మండల కమిటీ సభ్యులు రంగనాయకులు, కిషోర్, చారు వెంకటరాముడు, రామాంజినేయులు, మాబుసాహెబ్, బాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు

## బోర్డు అనుమతి ఇచ్చిన తర్వాతే ఇంటర్ అడ్మిషన్లు నిర్వహించాలి - ఉమ్మడి అనంతపురం జిల్లా ఆర్ఐఓ సురేష్‌బాబు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

కొత్త విద్యా సంవత్సరం 2023-24నకు సంబంధించిన అడ్మిషన ప్రక్రియ ఇంకా మొదలవ్వలేదని ఇంటర్మిడియెట్‌బోర్డు అందుకు సంబంధించి ఉత్తర్వులు ఇంకా వెలువరించలేదని అవి వచ్చిన తరువాత అందుకు అనుగుణంగా అన్ని జూనియర్ కళాశాలలు అడ్మిషన్లు చేపట్టాలని ఉమ్మడి అనంతపురం జిల్లా ఆర్ఐఓ సురేష్‌బాబు ఆదేశించారు. శుక్రవారం ఆర్ఐఓ ప్రిన్సిపాల్‌తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఐఓ మాట్లాడుతూ.. అయితే కొన్ని కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టినప్పుడే విద్యార్థులను ప్రనలోభపెడుతూన్నయని వచ్చిన వార్తలను ఉద్దేశించి అన్ని కళాశాలల ప్రిన్సిపాలళ్లకు పత్రికా ముఖంగా హెచ్చరికలు జారీ చేస్తున్నాం. బోర్డు ఉత్తర్వులు లేకుండా అడ్మిషన్స్ చేపట్టరాదన్నారు. కళాశాలల ప్రలోభాలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గురికాకూడదని, హడావుడిగా వారివారి పిల్లల భవిష్యత్తుని నిర్ణయంచ వద్దని, ఇంటర్మిడియట్ బోర్డు నిర్ణయించబోవు తేదీలలో చేపట్టబోయే అడ్మిషన్లలో వారివారిపిల్లలను జూనియర్ కళాశాలలో చేర్చాలని కోరారు.

## మే 13న ఉమ్మడి జిల్లాలో లోక్ అదాలత్

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో

మే 13న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని అనంతపురం, సత్యసాయి జిల్లా కలెక్టర్లు ఎం.గౌతమి, అరుణ్‌బాబు, ఎస్పీలు కంచి శ్రీనివాసరావు, ఎస్వి మాధవ్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి జి.శ్రీనివాస్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అండర్ ట్రయల్స్‌గా ఉంటూ జైళ్లలో ఉంటున్న బాధజుతుల కేసులకు సంబంధించిన చార్జిషీటు త్వరగా ఫైల్ చేయాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ఎస్పీలను కోరారు. ఈ సమావేశంలో అత్యాచారానికి గురైన ఓ బాధజుతురాలికి పరిహారంగా రూ.7 లక్షలు అందించాలని నిర్ణయం తీసుకున్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి జి.శ్రీనివాస్

## రోడ్డుకు ఇరువైపుల పేరుకుపోయిన మట్టి తొలగింపు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీ నుంచి పాత అంజినేయస్వామికి వెళ్ళె రోడ్డుకు ఇరువైపులా మట్టీ పేరుకుపోవడంతో గుడికి పోవు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రని గ్రా మ వాసులు గ్రామ సర్పంచ్ శివ శం కర్‌కు వారి సమస్యనుతెలపడం తో ఆయన ప్రజల ఇబ్బంది లను దృష్టిలో పెటుకుని వెంటనే రోడ్డు కు ఇరువైపులా పేరుకుపోయిన మట్టీ ఉన్నపుడికను శుభ్రం చేయించి పాత అంజినేయస్వామి గుడికి పోవుటకు రోడ్డును వేయించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడంతో ప్రజలు అంత సర్పం చ్‌కుధన్యవాదాలు తెలిపారు.



మట్టీని శుభ్రం చేస్తున్న దృశ్యం

## టీచర్లను దోషులుగా చూపడం ఫ్యాషన్ అయిపోయింది

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

యాప్ విశ్వసనీయతపై ఆధారపడి ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం సరికాదని, ఉపాధ్యాయులు ఐదు, పది నిమిషాల ఆలస్య హాజరు కారణం గా చూపి షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని నవ్యా ంధ్ర టీచర్స్ అసోషియేషన్ ఖండిస్తోందని ఆ అసోషి యేషన్ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భౌతిక హాజరును పరిగణలోకి తీసుకోవాలి తప్ప, యాప్‌పై విశ్వాసం ఆధారంగా షోకాజ్ నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. పలు సందర్భాల్లో ముఖ హాజరుకు ఐదు నిమిషాల నుంచి 20 నిమిషాల వరకు సమయం తీసుకుంటుందని వివరించారు.



కరణం హరికృష్ణ

## మే 4న సర్వ సభ్య సమావేశం

శింగనమల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

వచ్చే నెల మే 4వ తేది మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ నిర్మలకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల సర్వ సభ్య సమావేశానికి మండలాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయితీల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శిలు, వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధి కారులందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె పే ర్కొన్నారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు స్వయంగా ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. సదరు అధికారులు వారివారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలు వెంట తీసుకుని రావాలని పేర్కొన్నారు.



ఎంపిడిఓ నిర్మలకుమారి

## నేడు పాలవేరు వీర నాగమ్మకు ఆకుపూజ

అనంతపురం రూరల్, మే 28 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో మూడు రోజులు పాటు పాలవేరు వీరనాగమ్మ మహోత్సవం కార్యక్రమం గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామ నాయకులు గుడి పెద్దలు నిర్వహించడంతో మొదటీరోజు గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివా సులు పాలవేరు వీరనాగమ్మకు ప్రత్యేకంగా ఆకు పూజ కార్యక్రమం చేపట్టడం జరు గు తుం దని గుడి పెద్దలు, నాయకులు తెలి పారు. ఈ పాలవేరు వీరనాగమ్మ మహోత్సవనను మూడు రోజుపాల పాటు భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరుగుతుందని ఈ ఉత్సవ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని ఆమ్మవారిని దర్శించకుని ఆమె ఆశీస్సులు అందుకుని తీర్థప్రసాదాలు అందుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల 29,30 అదే విధంగా మే 1న మూడు రోజులు పాటు పాలవేరు వీరనాగమ్మ మహోత్సవం కార్యక్రమం గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీని వాసులు ఆధ్వర్యంలో గ్రామ నాయకులు గుడి పెద్దలు నిర్వహిస్తారన్నారు.



పాలవేరు వీరనాగమ్మ ప్రతిమ

# డిబిటి ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ - గుత్తి ఏడిఏ నారాయణనాయక్



రికార్డులను తనిఖీ చేస్తున్న ఏడిఏ నారాయణనాయక్

శింగనమల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

రైతులకు డిబిటి ద్వారా ఎరువులు పంపిణీ చేయాలని గుత్తి ఏడిఏ నారాయణ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ రైతు ఉత్పత్తి దారుల ఎరువుల దుకాణాన్ని గుత్తి ఏడిఏ నారాయణనాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒక రైతుకు అధిక మోతాదులో ఎరువులు ఇవ్వడం వల్ల వివరాలను ఆయన ఆరాతీశారు. డిబిటి ద్వారా తక్కువ మోతాదులో రైతులకు అందించాలని అలాగే ప్రతి రైతుకు బిల్లు ఇవ్వాలని సూచించారు. ప్రతిరోజు స్టాక్ రిజిస్ట్రార్‌లో నమోదు చేసుకోవాలని ఆయన వ్యవసాయ సిబ్బందికి సూచించారు. ధరల పట్టికలో ధరల వివరాలను నమోదు చేయాలని, అనంతరం మండల వ్యవసాయ కార్యాల యంలో వ్యవసాయ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. పిఎం కిసాన్‌కు సంబంధించిన ఆధార్ లింక్ లేనిరైతులకు తెలియజేసి పూర్తి చేయాలని, ఇంకా ఎవరైనా ఇకెవైసి పూర్తి చేసుకోని వారికి పూర్తి చేయాలన్నారు. అలాగే క్లస్టర్ కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ, ఏఈఓ అక్కమ్మ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I BHATTI NISHAR AHAMMAD [OLD NAME] SIO YUSOOF SAHEB BHATTI H.NO.26-4-1136A,RTC COLONY,HINDUPUR-515201 [AP]CHANGING MY NAME FROM BHATTI NISHAR AHAMMAD [OLD NAME] TO **BHATTI NISAR AHAMAD** [NEW NAME]. HENCE FORTH I AM BEING CALLED AS **BHATTI NISAR AHAMAD** FOR ALL PURPOSES.

(TH_ATP)

## ఆర్.డి.టి.సంస్థ సహకారంతో సాఫ్ట్ బాల్ క్రీడలో రాణించిన లక్ష్మీకళ్యాన్

ఎస్కేయూ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త: ఆర్.డి.టి సంస్థ మంచో ఫెర్రర్ గారి సహాయ సహకారాలతో బెళుగుప్ప గా మం వ్యవసాయ కూలి కుమారుడు ఎస్.లక్ష్మి కళ్యాణ్ సాఫ్ట్‌బాల్ క్రీడల్లో రాణించడం జరిగింది .నా ప్రతిభను గుర్తివచి కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల.కళ్యాణ దుర్గం వ్యాయమ ఉపాధ్యాయులు సత్య నారాయణ, కుళ్లాయిస్వామి, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సి.ఈ.ఓ. వెంకటేసులు గారి ప్రోతా హంతో ప్రత్యేక గుర్తింపు తేచ్చుకోవడం జరిగి ంది.జిల్లా స్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటిలలో ఏన్నో పథకాలు సాధించడం జరిగింది.

## ఎస్కేయూ వైస్ ఛాన్సిలర్‌ను కలసిన బీసీ కమీషనర్ మెంబర్

ఎస్కేయూ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త: ఎస్కేయూ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ రామక్రిష్ణారెడ్డిని బీసీ కమీషనర్ మెం బర్ మారెక్కగారి క్రిష్ణప్ప సమా వే సమయ్యారు.ఈ సందర్భంగా యూ నివర్సిటిలోని సమస్యలను ఆయన వీసీ దృష్టికి తీసుకోచ్చరు.బీసీ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయం పైన ప్రధానంగా వీసీతో మామాట్లాడారు.గత 7నెలలుగా సస్పెన్షన్ లోఉన్న బీసీ ఉద్యోగి మల్కారి లక్ష్మణరావు సస్పెన్షన్ అంశంపై కూడ



వైస్ ఛాన్సిలర్‌తో మాట్లాడుతున్న క్రిష్ణప్ప

కదిరి పురపాలక సంఘం

**"ఇ" ప్రొక్యూర్‌మెంట్**

టెండరు నోటీసు నెం: 1012 to 1038/KDR/GNRL/GGMP/2022-23-E1, Dt: 28-04-2023

క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలువడమైనది.

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తం |
|---|---|---|
| General Funds | 25 నెం. | రూ.56.05 లక్షలు |
| GGMP Funds | 2 నెం. | రూ.16.04 లక్షలు |

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 29-04-2023 ఉ॥ 11.00 గం॥లకు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది : 15-05-2023 సా॥ 04.30 గం॥లకు

బిడ్ తెరిచే తేది : 15-05-2022 సా॥ 05.00 గం॥లకు

తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in "ఇ"ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా : కమిషనరు, కదిరి పురపాలక సంఘం, ఫోన్ నెం : 08494 224091

Note: Any addendum / Corrigendum / Bid Clarifications / Time extension shall be issued on the website only. No separate press notification shall be issued.

సం /- కమిషనరు, కదిరి పురపాలక సంఘం

